నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలపరిధిలోని మాండ్ర గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల యాదయ్య కుమారుడి వివాహానికి శాపల్లి గ్రామానికి చెందిన కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి కుమారుడి వివాహానికి గోపాలయిపల్లి గ్రామానికి చెందిన బెల్లి వీరయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నెమ్మాని గ్రామానికి చెందిన పెళ్ళ మల్లయ్య కుమారుడి వివాహానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల ఊషయ్య, మాజీ సర్పంచులు పుల్లెంల అచ్చాలు, బింగి కొండయ్య, నాయకులు అలుగుబెల్లి వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయాలి

- తహసీల్దార్ హరిబాబు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికి తిరిగి బీఎల్వోలు ఓటర్ స్లిప్పులు అందించాలని తహశీల్దారు హరిబాబు ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని అశోక్ నగర్‌లో 92 93 94 పోలింగ్ కేంద్రాలలో ఓటర్స్ స్లిప్ల పంపిణీ కార్యక్రమంలో హాజరై పలుసూచనలు చేశారు. బిఎల్‌వోలు సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఓటర్ స్లిప్పులు ఓటర్లకి అందించాలని సూచించారు. 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లను గుర్తించి వారు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించాలని కోరారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రం వివరాలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా వారిని చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పనిచేసే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. నార్కట్‌పల్లి మండలకేంద్రంలో శుక్రవారంజరిగిన ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ స్థాయి జోన్ బాధ్యుల మావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.దేశవ్యాప్తంగా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీని ఓడించి, వామపక్ష, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.పెట్రోల్,



డీజిల్, గ్యాస్‌ధరలను పెంచుతూ నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయలేని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నేడు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు.బొజ్జ చినవెంకులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణజ్యోతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మి నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, అవిశెట్టి శంకరయ్య, చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, జిట్ట సరోజ, ఆరూరి శ్రీను, పెంజర్ల సైదులు, దండెంపల్లి సత్తయ్య, గంజి మురళీధర్, మల్లం మహేష్,రాచకొండ వెంకటేశ్వర్లు, వంటెపాక వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులంతా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఉపయోగించుకోవాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



విద్యార్థులంతా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఉపయో గించుకొని ప్రతి ఒక్కరు ఇంగ్లీషులో మాట్లాడాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అన్నారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని చందనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించి మాట్లాడారు.ఈ క్యాంపులు రెండేండ్ల నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించిందని ప్రతి తల్లిదండ్రి కూడా తమ పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివించాలనే కోరిక బలంగా పెరిగిందన్నారు. సమాజంలో ఇంగ్లీష్ ఒక ప్రాధాన్యత పెరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ పాలడుగు పద్మ పద్మ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పిల్లల చదువు కోసం ఎండాకాలంలో కూడా సెలవులు ఉపయోగించుకోకుండా విద్యార్థుల భవిష్యత్ కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ తరగతు వల్ల విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడి విజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి, గేర నర్సింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నల్లగొండ మండల ఉపాధ్యక్షులు రాగి రవీందర్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాలిసెట్ దరఖాస్తు గడువు 28 వరకు పొడిగింపు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లమా, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2024 దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈనెల 28 వరకు పొడిగించిందని నాగార్జున సాగర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుం రూ.100తో ఈనెల 30 వరకు, రూ.300తో వచ్చేనెల 20 వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. రాతపరీక్షను వచ్చేనెల 24న నిర్వహిస్తామని తెలిపారు. కాగా ఈ ఏడాది నిర్వహిస్తోన్న తెలంగాణ పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్ష ద్వారా పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య యూనివర్సిటీలోని పశుసంవర్ధన మత్స్య పరిశ్రమకు సంబంధించిన కోర్సుల్లో, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీలోని ఉద్యానవన డిప్లొమా కోర్సులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలోని వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ మేరకు అభ్యర్థులు గమనించాలని బోర్డు సూచించింది. ఈ విషయాన్ని అధికారిక నోటిఫికేషన్‌లో కూడా ఇప్పటికే స్పష్టం చేసింది ఇతర వివరాల కోసం అభ్యర్థులు polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు. సందేహాల కోసం 040-23222192 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కబ్జాకు గురైన శిఖం భూమి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో కబ్జాకు గురైన చెరువు శిఖం భూమిపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు శుక్రవారం సర్వే చేపట్టారు. సర్వే నెంబర్ 11లో 25.07 ఎకరాల్లో చెరువు శిఖం భూమి ఉండగా అందులో 12 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గతంలో ఆ గ్రామానికి చెందిన వ్యక్తి లోకాయుక్త ఫిర్యాదు చేశారు. లోకాయుక్త ఆదేశానుసారం శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే చేపట్టారు కబ్జాకు గురైన 12.32 ఎకరాల భూమిని గుర్తించి ఎఫ్టీఎల్ పెట్టించి ఆ భూమిని రక్షించాలని రక్షణ కంచె ఏర్పాటు చేసుకొని బోర్డు పెట్టాలని తాసిల్దార్ హరిబాబు ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సర్వేలో ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ ఖాద్రి, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అద్దె బకాయి చెల్లించలేదని ఆస్పత్రికి తాళం

- నిలిచిపోయిన వైద్య సేవలు.. ఇబ్బందులు పడ్డ రోజులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అద్దె బకాయిలు చెల్లించలేదని మిర్యాలగూడలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రికి తాళం వేశారు. దీంతో శుక్రవారం వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో కార్మికులకు సేవలు అందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని 2017లోకి అద్దె భవనంలోకి మార్చారు. రెండు సంవత్సరాల పాటు సక్రమంగా అద్దె చెల్లించిన ఈఎస్ఐ ఉన్నతాధికారులు బడ్జెట్ లేదని గత 19 నెలలుగా అద్దె బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరంగల్ రీజియన్ పరిధిలో 15 డిస్పెన్సరీలు ఉండగా స్వంత భవనాలు పోను మిగిలిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిస్పెన్సరీలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయిలు పెండింగ్లోపడ్డాయి. ఈ విషయంపై గత ప్రభుత్వంలో ఉన్నత అధికారులు పలుమార్లు అద్దె బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేసినా నిధులు లేక నిలిచిపోయాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో అద్దె బిల్లులు వస్తాయని ఆశించిన భవనాల యజమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది. అద్దెలు రాకపోవడంతో భవనాల యాజమాన్యాలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయాలని పలుమార్లు కోరారు. అయినప్పటికీ



అద్దె బకాయిలు రాకపోవడంతో మిర్యాలగూడలోని భువన యజమాని కర్నాటి కృష్ణ డిస్పెన్సరీకు తాళం వేశారు. 19 నెలల బకాయిలు సుమారు 8.23 లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. డిస్పెన్సరీ ఆసుపత్రికి తాళం వేయడంతో ఓపిలు నిలిచి పోయాయి. దీంతో వైద్య సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. వైద్య సేవలు పొందెందుకు, మందుల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులు సేవలు లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. శని, ఆదివారాలు ఆసుపత్రికి సెలవు ఉండడంతో దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే రోగులు మందులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పలుమార్లు ఉన్నతాధికారులకు అడిగాం: భవన యజమాని కర్నాటి కృష్ణ

లలితా థియేటర్‌లో ఉన్న తన భవనాన్ని 2017లో ఈఎస్సీ ఆసుపత్రి డిస్పెన్సరీకి అద్దెకు ఇచ్చాను. ముందు రెండు సంవత్సరాలు పాటు సకాలంలో అద్దె బిల్లులు చెల్లించారు. 2019 నుంచి అప్పుడప్పుడు అద్దె బిల్లులు ఇస్తున్నారు. అయినా ఓపిక పట్టాము. గత 19 నెలల నుంచి అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాము. గతంలో సంవత్సరానికి ఓసారి అద్దెలు చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా 19 నెలలుగా అధికారులు, ప్రభుత్వం అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం తప్పని పరిస్థితిలో భవనానికి తాళం వేయాల్సి వచ్చింది.



ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం: ఈఎస్ఐ ఆస్పత్రి డాక్టర్ అరుణాచలం

భవనం అద్దె బకాయిల విషయంపై ఇప్పటికే అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈ భవనానికి నెలకు రూ.45,765 చొప్పున చెల్లిస్తున్నాం. గత 19 నెలలుగా అద్దే బకాయి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు డిస్పెన్సరీల పరిస్థితి ఇదే. ఈ విషయంపై ఇప్పటికే రీజియన్ డైరెక్టర్కు సమాచారం ఇచ్చాం. నిధుల విడుదల కోసం అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. రీజినల్ జాయింట్ డైరెక్టర్ పెండింగ్ ఉన్న అద్దె బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

మేథావులు కీలక పాత్ర పోషించాలి

- మాజీ మంత్రి జానారెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



మేథావులు మౌనం వీడి లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడాలని కాంగ్రెస్ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి జానారెడ్డి నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయితీ రాజ్ ఎంఏ కరీం, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవధీనంతో పాటూ స్వచ్ఛంద సంస్థల నాయకులు, విద్యావంతులు, అడ్వొకేట్లు పాత్రికేయులు మరియు ఆర్‌టిఐ రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందురు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతు స్వచ్ఛందంగా తన గెలుపుకు కృషి చేస్తున్న మేధావులు విద్యావంతులు స్వచ్ఛంద సంస్థ నాయకులు, ఆర్టీఐ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర నాయకులు వై కృష్ణారెడ్డి, ఎమ్ఏ కుర్షీద్ పాషా, జి ముకుంద రెడ్డి, వై హేమలత, బైరు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కృషి చేస్తున్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ఆయన కోరారు. సమాచార హక్కు చట్టం తో పాటు జాతీయ ఉపాధి హామీ పథకం , విద్యా హక్కు చట్టం, లోకుపాల్, వివిధ రకాల చట్టాలను కాంగ్రెసేతర పార్టీలు నీరు కారుస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ చట్టాలన్నీ సమర్థవంతంగా అమలు కావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. అనంతరం రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మేధావులు, విద్యావంతులు అందరూ ఏకమై దేశవ్యాప్తంగా యూపిఎ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తమ వంతుగా కృషి చేయాలని అయన కోరారు. వీరి వెంట నల్గొండ జిల్లా ఆర్టిఐ మానిటరింగ్ సభ్యులు ఎర్ర మాద కృష్ణారెడ్డి , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లయ్య శంకర్ జోసెఫ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీకి గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-మునుగోడు



బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కార్మికులకు, రైతులకు రక్షణ లేకుండా హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు వంతపడే విధంగా చట్టాలను తెచ్చి పేద ప్రజల నడ్డి విరిసిన బీజేపీకి ఈ పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులకు, కం ్షకులకు, రైతులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని సానబండ,రామకృష్ణాపురం, లక్ష్మీదేవిగూడెం, ఊకొండి, రత్తిపెల్లి గ్రామాలలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని కోరుతూ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కార్మికుల సమస్యల మీద కమ్యూనిస్టులు చేసే పోరాటాలను వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నల్ల చట్టాలను తెచ్చి పేద ప్రజల నడ్డి విచ్చే విధంగా వ్యవహరిస్తుందన్నారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు.పజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం)ను ఆదరించాలన్నారు. భువనగిరిగడ్డపై ఎర్రజెండా ఎగరవేసేందుకు పేద ప్రజలు,రైతులు,కార్మికులు, కర్షకులు ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ ఎన్నిక ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకులకు, ప్రజల్ని మోసం చేసేందుకు డబ్బులసంచులతో వచ్చే నాయకులకు మధ్య జరిగే యుద్ధమన్నారు. ప్రజల పక్షాన పోరాడే జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మునుగోడు మండల నాయకులు మిర్యాల భరత్, మండలనాయకులు వేములలింగస్వామి, సాగర్లమల్లేష్, శివర్ల వీరమల్లు,వంటెపాక అయోధ్య,మాజీ సర్పంచ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు పోలింగ్ స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని పోలింగ్ కేంద్రాలలో శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్లకు పోలింగ్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేయాలని బూత్ లెవెల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్క శ్రీనివాసులు,సెక్టర్ ఆఫీసర్ క్రాంతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ,బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన నాగభూషణం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను నల్గొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నల్లగంతుల నాగభూషణం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సోషల్ మీడియా అధ్యక్షుడిగా మరిన్ని సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తెలియజేసి ప్రజలను చైతన్య పరచాలని కోరినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతంకు పాటుపడాలని కోరినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త జమాల్ పూరి లక్ష్మయ్య కూతురు స్వప్న(23) అనారోగ్యంతో మృతి చెందగా.. విషయం తెలిసిన గ్రామ మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు మృతురాలి నివాసానికి వెళ్లి మృతికి సంతాపం తెలియజేసి ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన ఏపీడీ

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డిఆర్‌డిఏ అడిషనల్ పీడీ శారద సందర్శించి మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కల్పించవద్దని, రాబోయే పది రోజులలో కొనుగోలు పూర్తి చేయాలని కేంద్రం నిర్వాహకు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరా, ఏపీఎం వినోద్ కుమారు, సీసీలు సత్యనారాయణ, శ్రీశైలం, సత్తయ్య కమిటీ సభ్యులు ఫర్హాన, భవాని, యాదమ్మ, రైతులు పాల్గొన్నారు.

నేడు నూతన కోర్టు భవనం ప్రారంభం

- హాజరుకానున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టు భవనాన్ని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే నేడు ప్రారంభించనున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైకోర్టు న్యాయమూర్తులు టి.వినోద్‌కుమార్, కె.లక్ష్మణ్, బి.విజయ్‌సేన్‌రెడ్డితో కలిసి ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే నేడు జిల్లాకేంద్రానికి రానున్నారు.తొలుత సాయంత్రం 4:30 గంటలకు జిల్లాకేంద్రంలోని పానగల్‌లోని గల ఛాయా సోమేశ్వరాలయన్ని సందర్శిస్తారు.అనంతరం 5 గంటలకు నూతన కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-కేతెపల్లి

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కేతెపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. పోలింగ్‌కేంద్రాల అవసరమైన ఏర్పాట్లను, సౌకర్యాలను, కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మండలంలోని ప్పలపహాడ్, కొప్పోలు, తుంగతుర్తి, చెరుకుపల్లి, కొండకిందిగూడెం, బండపాలెం, ఇనుపాముల పోలింగ్‌కేంద్రాలను శుక్రవారం అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ మౌనిక, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.


మంత్రి కోమటిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబితమ్మ దంపతుల పెండ్లి సందర్భంగా నకిరేకల్ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు హైదరాబాదులో నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మంత్రి దంపతులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ


నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని 4వ వార్డుకు చెందిన ఎం.కురుమ నాయుడు జ్ఞాపకార్థంగా అయన సతీమణి కృష్ణవేణి ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ సలహాదారుడు ఆదాసు విక్రమ్, కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, దవాఖాన సూపరింటెండెంట్ భాను ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా కమల నెహ్రూ ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, శివ, విష్ణు, తేజ, భాస్కర్, సైదాచారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎస్కే జహంగీర్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం రాత్రి జహంగీర్ గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బాలునాయక్ శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి జహంగీర్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, గుమ్మడవెల్లి మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు పంగమల్లయ్య, బోడ యాదయ్య, ఆదిరాల రాము, అందుగుల ముత్యాలు, మాజీ ఉపసర్పంచ్ ముక్కామల రాజలింగం, గంధం సురేష్, కైసర్ ఖాన్, పంగయాదయ్య, బచ్చునబోయిన శ్రీను, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, బూరుగు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి


నవతెలంగాణ-నాంపల్లి

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే ఎర్ర జెండా సీపీఐ(ఎం) ముద్దుబిడ్డ ఎండి జహంగీర్‌ను భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా గెలిపించాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రజలను కోరారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా, పెద్దాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బోయగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కలిసి ఉన్నటువంటి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతతత్వాన్ని పెంచి పోషిస్తుందని దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తు కేవలం ఆదాని అంబానీ లాంటి వారికే దేశ సంపద దోచి పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కర్నే వెంకన్న, నాంపల్లి శంకర్ కే యాదయ్య, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ ప్రారంభం

- ఆర్డీఓ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణి ప్రారమయిందని మిర్యాలగూడ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 2,36,304 మంది పురుష, మహిళా ఓటర్లకు ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ ఆఫీసర్ల (బిఎల్ఓలు)కు పంపిణి బాధ్యత ఇచ్చామని వారు ఇంటింటికి తిరిగి ఇస్తారని తెలిపారు. స్లిప్పులను ఓటర్లు మే 13వరకు భద్ర పర్చుకుని అందరు పోలింగ్ లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు, కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

మండే ఎండలతో జాగ్రత్త

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండే ఎండలతో జాగ్రత్తగా ఉండాలని ఏఎన్ఎం సరిత అన్నారు.మండలపరిధిలోని రత్యాతండాలోని ఎస్ఆర్ఎస్పీ కాలువలో ఉపాధి పని నిర్వహిస్తున్న ఉపాధికూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి మాట్లాడారు.రోజురోజుకు పెరిగిపోతున్న ఎండలు, వాటికి తోడు వడగాలులు వీస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండలో ఎక్కువగా సేపు ఉండకూడదని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శరీరంలో నీటిశాతం తగ్గకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ద్రావణం తాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశాలు సుమలత, విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ లకావత్‌నాగరాజు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



రూ.లక్ష విరాళం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో నిర్మాణం చేపడుతున్న రామాలయానికి కాపుగల్లు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , బీఆర్ఎస్ జిల్లా నాయకులు దొంతగాని అప్పారావు వారి తల్లిదండ్రులు దొంత గాని రాములమ్మ సత్యనారాయణ జ్ఞాపకార్థం శుక్రవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.మండలస్థాయిలో ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండి నా సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షుడు బాలెబోయినసపాపారావు,జయరాజు, చంద్రయ్య, బాడిషా నర్సింహారావు, రమేశ్, వెంకటేశ్వరరావు,నరేష్, రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక కృష్ణాటాకీస్ ఏరియాలోని సీతారామపురంలో నిర్వహించిన పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు.1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు.అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకట వ తేదీన మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని పేర్కొన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందన్నారు.కార్మికులకు పని గంటలు పెంచి సంగం పెట్టుకునే హక్కును కాల రాస్తుందని తెలిపారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక బారాలు మోపిందని విమర్శించారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల మనుగడకి నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకపోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల్లో లౌకిక,ప్రజాస్వామ్యక పార్టీలను గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నామన్నారు.భువనగిరి పార్లమెంట్ స్థానంలో మాత్రం పార్టీ స్నేహపూర్వక పోటీ చేస్తుందన్నారు. పట్టణ కమిటీ సభ్యులు షేక్ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండ వెంకట్‌రెడ్డి, వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి సుందరయ్య, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.





ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీని గద్దె దించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి, ఓటు వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ అన్నారు.శుక్రవారం అమరవీరులస్మారక భవనంలో మండల కమిటీ సమావేశం నూకల లక్ష్మీనరసింహా అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని, సంతలో సరుకులాగా ఓట్లు, సీట్లు కొనుగోలు చేస్తున్నారని, వీటన్నింటిని ప్రజలు గమనించి, ఎవరు మంచి నాయకులూ, ప్రజల కోసం పనిచేసే వారు సమాజ అభివృద్ధి కొరకు పాటు పడే లౌకికవాదులను ఎన్నుకోవాలని కోరారు.ఎన్నికల్లో పోటీ చేసే వారు అత్యధికులు కోటేశ్వరులన్నారు.ఎన్నికల్లో గెలిచి అధికారం వచ్చిన తర్వాత కోట్లు దండుకోవడానికి కార్పొరేటర్లు పయనమయ్యారన్నారు.వీటన్నింటిని చట్టాలు ఆపలేకపోతున్నాయని ప్రజలే వీరికి ఓటు రూపంలో గుణపాఠం చెప్పాలన్నారు. మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టి దేవుళ్ల సెంటిమెంటును ఉపయోగించుకొని ప్రజలను నమ్మగొలుపుతూ, మోసం చేస్తున్నారని అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకుంటున్నారని తెలిపారు.మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మేడే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు చందాలభిక్షం, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, వేలంశెట్టి వీరస్వామి, నెట్టె వెంకటేశ్వర్లు, మాదూరి నర్సింహాచారి, షేక్‌ఖాశీం, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి



- **1201 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కొరకు ఏర్పాట్లు**
- **పోలింగ్‌కేంద్రాల్లో పంచాయతీ సెక్రెటరీలు పర్యవేక్షించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పోలీస్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు.శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ రాహుల్‌హెగ్డే, జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, బీఎస్.లతతో కలిసి నిర్వహించారు.వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పోలింగ్‌కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చలువపందిళ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్‌కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల యొక్క బాధ్యతను పంచాయతీ సెక్రెటరీలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు పోలింగ్‌కేంద్రాలను శుభ్రపరచాలన్నారు.1201 పోలింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఏ చిన్న తప్పైనా సెంట్రల్ ఇష్యూ అవుతుందని, జాగ్రత్తగా ఎన్నికల ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ జరిగే రోజున పోలింగ్ తీరు, కేంద్రాలను సీఈవో కూడా పరిశీలిస్తారని తెలిపారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్‌స్టేషన్‌లలో లోపల,బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.పోలింగ్‌కేంద్రాల వద్ద ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఏ అధికారికి మొబైల్ అనుమతి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు,తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు, పోలీసు అధికారులు,బీఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



చెరువుమట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకు తరలింపు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి బౌద్ధ క్షేత్రం పక్కన ఉన్న చెరువు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టిని ఇటుకబట్టీలకు తరలిస్తున్నారు.చెరువు మట్టిని రైతులు పొలంలో పోసుకోవడంతో పంట పొలాలు సారవంతంగా మారి అధిక దిగుబడినిస్తాయి.కానీ దానికి విరుద్ధంగా కొంతమంది తమ స్వలాభం కోసం ఇటుకల బట్టి వ్యాపారితో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రభుత్వ అనుమతులు లేకుండానే రైతుల పొలాలకు తరలిస్తున్నామని చెప్పి 100 నుండి 150 ట్రాక్టర్ల మట్టిని ఇటుకబట్టీలకు తరలించారు. ప్రభుత్వ సంపదను కాపాడవలసిన ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్టు నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని ఇరిగేషన్ శాఖ అధికారులకు మామూళ్ల మత్తు విడ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అమరవీరుల త్యాగాలు వృథా కావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అమరవీరుల త్యాగాలు వృథాకావని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులకు నష్టం కలగే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.కార్మికులు, కర్షకులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.మే 1న జరిగే కార్మికుల పర్వదినమైన మేడే వేడుకల్లో అన్ని కార్మిక వర్గాలు ఏకమై మేడే వేడుకలు జరుపుకోవాలన్నారు.జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్,నాయకులు ఎల్లవేళలరాముడు, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ ఇందిరాల, వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అందని జీతాలు

- **ఆర్థిక ఇబ్బందులతో సతమతం**
- **కుటుంబాల పోషణకు కష్టాలు**

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పెన్‌పహాడ్‌లో..

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ ఆరేండ్లలోపు బాలలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడంలో అంగన్‌వాడీల పాత్ర కీలకం. వీటితో కాక ప్రభుత్వం నిర్వహించే పలు సర్వేలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు కూడా వీరు చేస్తుంటారు. అయితే గత బీఆర్ఎస్ హయాంలో తమకు వేతనాలు పెంచాలని, పలు డిమాండ్లపై సమ్మె నిర్వహించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేరుస్తుందని, జీతాలు పెరుగుతాయని ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ హయాంలో వారి డిమాండ్ లు నెరవేర్చకపోగా ఇస్తున్న కాసింత జీతం కూడా సమయానికి ఇవ్వడం లేదని వాపోతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే సిబ్బందికి రెండునెలలుగా గౌరవవేతనాలు అందడం లేదు.గతంలో ఎన్నడూ లేని విధంగా జీతాలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమకు వచ్చేదే చాలీ చాలని జీతమని అది కూడా సమయానికి ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతం మాత్రమే కాక గ్యాస్ బిల్లులు, టీఏలు ఇతర బిల్లులు కూడా నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని వాపోతున్నారు. రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబపోషణ కష్టంగా మారిందని ప్రభుత్వం ఇకనైనా చలించి జీతాలు ఇవ్వాలని కోరుతున్నారు. మరో 5 రోజులు గడిస్తే నెల కూడా పూర్తవుతుందని, ఇచ్చే అరకొర జీతాలను నెలల తరబడి చెల్లించకపోతే ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు.ఉన్నతాధికారులు తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో వేతనాలు చెల్లించేలా చూడాలని సిబ్బంది కోరుతున్నారు.

వెంటనే జీతాలు విడుదల చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

అంగన్వాడీల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్వాడీలను ఆర్థికఇబ్బందులకు గురి చేయడం సరికాదు.



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో ఆరోగ్యకార్యకర్తలు,ఆశావర్కర్స్ ఇంటింటికి తిరుగుతూ శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రథమ ఏఎన్ఎం అలివేలు మాట్లాడుతూ ఇంట చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.మరుగుదొడ్డి ఎయిర్‌గొట్టంపై జాలీలు కట్టుకోవాలన్నారు.దోమలు వృద్ధి చెందకుండా నీటి గుంటలో ఆయిల్‌బాల్స్ చుక్కలు వేయించుకోవాలన్నారు.కాటన్‌గుడ్డను నూనెలో ముంచి గుంటలో వేసినా దోమలు వృద్ధి చెందవన్నారు.లేనిపక్షంలో డెంగ్యూ, మలేరియా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం పజ్జూరి రాధిక, ఆశావర్కర్ కొమరగిరి జ్యోతమ్మ పాల్గొన్నారు.

దేవుళ్ల సెంట్‌మెంట్‌తో అధికారంలోకొచ్చేందుకు బీజేపీ కుయుక్తులు

నవతెలంగాణ-మఠంపల్లి

దేవుళ్ల సెంట్‌మెంట్‌తో తిరిగి దేశంలో అధికారంలోకి రావడానికి బీజేపీ అనేక కుయుక్తులు పన్నుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేవుళ్ళ పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి బీజేపీ పబ్బం గడుపుకుంటుందన్నారు.ఈఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ మాట్లాడుతున్న మాటలు దేశానికి మంచిది కాదన్నారు.బీజేపీని గద్దెదించి ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలన్నారు.ఈసమావేశంలో సీనియర్ నాయకుడు శాఘంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లెవెంకట్‌రెడ్డి,మండల కార్యదర్శి మాలోత్‌బాలునాయక్, మేళ్లచెర్వు మండలకార్యదర్శి వట్టెపుసైదులు, మండల కమిటీసభ్యులు సయ్యద్ రన్‌మియా, కె.వెంకట్‌రెడ్డి, జాల.తిరుపతయ్య,చల్ల లింగయ్య, కోటయ్య, బి.సాంబయ్య,డి.హర్యా, పొడిచెట్టిరాము తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ కాంగ్రెస్ నాయకుని మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బందెల సోమయ్య అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి పార్థివదేహానికి ఎమ్మెల్యే మందుల సామేలు పూలమాలలతో నివాళు లర్పించారు. కుటుంబసభ్యులను ఓదారుస్తూ అంతిమయాత్ర ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మూల రవీం దర్‌రెడ్డి, మండల నాయకులు ఎర్ర యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్,మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, తాటి పాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాకీ సజ్జన్,తిరుమలగిరి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఫత్తేపురం సుధాకర్, గడ్డి దిలీప్, గిలకత్తుల రాము గౌడ్ కంబాల రాకేష్,తదితరులు ఉన్నారు.



'ప్రతి మొక్కను రక్షించాలి'

నవతెలంగాణ-మోతె

నాటిన ప్రతి మొక్కను ఉష్ణోగ్రతలకు తట్టుకునేలా రక్షించాలని డీపీఓ సురేష్ కుమార్ చెప్పారు.శుక్రవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో సిరికొండ రోడ్డు వెంట ఉన్న మొక్కలకు నీళ్ల పోశారు.ఈ సందర్భంగా వాచర్లకు ఆయన తగిన సూచనలు, సలహాలు చేశారు.ఆయన వెంట ఎంపీడీవో హరిసింగ్‌నాయక్,పంచాయతీ కార్యదర్శి నాగరాజు ,పారిశుధ్య కార్మికుడు చిట్యాల రవిచంద్ర ఉన్నారు.





రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇటీవల విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 470 మార్కులకు 466 మార్కులు సాధించిన ఎలమర్తి ప్రహర్షిని రాష్ట్రంలోనూ మూడో స్థానం కోదాడలో ప్రథమస్థానం సాధించినందుకు కాకతీయ కమ్మసంక్షేమ సంబంధించిన సభ్యులు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు.భవిష్యత్‌లో ద్వితీయ ఇంటర్మీడియట్‌లో రాష్ట్రాల్లో మంచి ర్యాంకు సాధించాలని అలాగే ఐఐటీ సీటు సాధించాలని ఆ తర్వాత కూడా ఆ అమ్మాయికి చదువుకు కావాల్సిన ఆర్థిక సహాయం అందజేస్తామని అధ్యక్షులు వెంకటరత్నంబాబు తెలియజేశారు.కోదాడలోని కవిత జూనియర్ కళాశాలలో చదివారు కరస్పాండెంట్ మాదల శ్రీధర్ ప్రిన్సిపాల్ గద్దె రఘు, కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ఉచిత విద్యను అందించారు .ఈ సందర్భంగా కళాశాల వారికి కూడా కాకతీయ కమ్మ సంక్షేమసంఘం తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, కార్యదర్శి మల్లెల పుల్లయ్య, కాపుగల్లు సొసైటీ చైర్మెన్ నంబూరు సూర్యం, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, కార్యవర్గ సభ్యులు ముత్తవరపు కోటేశ్వరరావు, వేమూరి రామయ్య, పొందూరు వెంగళరావు, చావశ్రీహరి, ప్రహర్షిని తండ్రి కోటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-మోటకొండూర్

మండల వైస్ ఎంపీపీ ఇలెందుల మల్లేష్ కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో ఎమ్మెల్యే, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరుపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డిల ఆధ్వర్యంలో మాటూరు గ్రామానికి చెందిన మోటకుండూర్ వైస్ ఎంపిపి ఇల్లందుల మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్ మరియు 100 మందికి పైగా టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జాగృతి డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జాగృతి డిగ్రీ పీజీ కళాశాలలో ఉద్యోగ మేళ నిర్వహించామని తెలిపారు. జాబ్ ప్లేస్ మెంట్ డ్రైవ్‌కు వేరు వేరు కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్లేస్ మెంట్ డ్రైవ్‌లో జెన్సాక్ట్, క్వెస్స్కాప్, యాన్సిక్ టీచ్ సొల్యూషన్స్, ట్రి కలర్స్, తమ్లీజ్ వేరువేరు ప్రయివేటు కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు వచ్చారని అన్నారు. కంపెనీలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసుకొని ప్లేస్ మెంట్ డ్రైవ్ లో కంపెనీలకు 44 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, కంపెనీల హెచ్ఆర్‌లు అకాడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్, నవీన్ అధ్యాపకులు బి.ఎల్మరెడ్డి, పి.వెంకటేష్, బి.ఉపేందర్ రెడ్డి, ఎం.సునీల్, ఎం.శ్రావణి, సిహెచ్ శ్రీశ, ఖాలిద్ పాల్గొన్నారు.

- సొంత పార్టీలోనే అసంతృప్తి వాదులు
- జిల్లాలో పడకేసిన పర్యాటకం
- రోప్‌వే ప్రాజెక్టుకు నిధుల మంజూరు తప్ప పనులు సున్నా
- ఎయిమ్స్‌లో వైద్య సేవల కొరత

తగ్గుతున్న బూర క్రేజ్ !

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ క్రేజ్ రోజు రోజుకి తగ్గిపోతోంది. సొంత పార్టీలోనే అసంతృప్తివాదులు అధికమవుతున్నారు. సీనియర్లు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. బూర నర్సయ్య గౌడ్ 2014లో టిఆర్ఎస్ పార్టీ నుండి భువనగిరి పార్లమెంట్ ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో బీఆర్ఎస్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2023లో వచ్చిన మధ్యంతర ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి మునుగోడు అసెంబ్లీ టికెట్ అడిగి అలకపాన్పు ఎక్కి బీజేపీ చేంతన చేరారు. 2024లో ప్రస్తుతం భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇతర పార్టీల నుండి రెండు సంవత్సరాల క్రితమే వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం పట్ల సీనియర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీని కష్టకాలంలో ఉండి ఆదుకున్న మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు ప్రచారానికి దూరంగానే ఉంటున్నారు. దీంతో జిల్లాలోని మొదటి నుండి పనిచేస్తున్న బీజేపీ నాయకులు కార్యకర్తలు అదే దారిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గంగిడి మనోహర్ రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, సంకినేని వెంకటేశ్వర్లు ఒక అడుగు ముందుకు వేస్తే.. మూడు అడుగులు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి యాదగిరిగుట్ట, ఆలేరు, జనగాం, మోత్కూరు, ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో ఆ పార్టీకి ఉన్న నాయకులు ఒక్కొక్కరుగా ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. సీనియర్లను కాదని కొత్తగా వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం పట్ల, ముఖ్యంగా బిజెపి శ్రేణులను కలుపుకుంటూ ముందుకు పోతలేడని ఆరోపణలు వస్తున్నాయి.

దూరమవుతున్న బీసీలు

గౌడ సామాజిక వర్గానికి చెందిన బూర నర్సయ్య గౌడ్ బీసీ నేతగా చెప్పుకుంటున్నప్పటికీ ఆ సామాజిక వర్గాలకు దూరం అవుతున్నట్టుగా సమాచారం. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామా మల్లేష్ యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బరిలో ఉన్నారు. దీనికి తోడు అతను తనకు అనుకూలంగా ఉన్న గౌడ సామాజిక వర్గానికి చెందిన కొందరినీ కలిసి పోతున్నారని ఇతర సమాజిక వర్గాల నుండి విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. కుల ప్రతిపాదికన ఇతరులకు మద్దతు ఇస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తమకు ఇబ్బందులు ఎదురవుతాయని కొందరు భావిస్తున్నారు.



జిల్లాలో పడకేసిన పర్యాటకం.. పెండింగ్లో భువనగిరి ఖిల్లా రోప్ వే

తెలంగాణ భువనగిరి కోట రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉంది. దీన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే.. దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించడానికి కృషి చేస్తానని అందుకోసం రోప్ వేకు నిధులు మంజూరు చేయిస్తానని బూర నర్సయ్య గౌడ్ పలుమార్లు తెలిపారు. 2013లో 2.36 ఎకరాల భూమి సేకరణ తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదు. వారు ఇచ్చిన హామీలన్నీ నీటి మీద రాతలుగానే మారాయి. రోప్‌వే కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పలుమార్లు ప్రకటించినా నిధులు విడుదల కావడం లేదు. ఎన్నికల ముందు ప్రధాని మోడీ 118 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ప్రకటించి ఇంటర్నెట్ ద్వారా పనులు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. కానీ నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. బూర నర్సయ్య గౌడ్ భువనగిరి కోటను, రాజాపేట కోటను, సంస్థాన్ నారాయణపురం రాచకొండ గుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని అది తన డ్రీమ్ ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకున్నారే తప్ప వాటిని అభివృద్ధి చేయలేదు.

రైళ్ల నిలుపుదలలేని రైల్వే స్టేషన్.. పరిశీలనకే పరిమితమైన ఎంఎంటీఎస్, మెట్రో సర్వీసు

2014లో ఎంపీగా పోటీ చేసి గెలిచిన తర్వాత భువనగిరి రైల్వేస్టేషన్లో రైళ్లను నిలుపుదల చేస్తానని నాటి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పలుమార్లు రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టేముందు అనేక ప్రకటనలు ఇచ్చారే తప్ప ఏనాడు ఏ ఒక్క రైలును నిలుపుదల చేయించలేదు. రైళ్లు ఆగక ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి యాదగిరిగుట్టకు సందర్శనార్థం వచ్చినప్పుడల్లా హైదరాబాద్ నుండి భువనగిరి వరకు ఎంఎంటీఎస్ మెట్రో రైలు తీసుకొస్తామని హామీ ఇచ్చారే తప్ప అమలు కాలేదు.

ఎయిమ్స్‌లో వైద్యసేవల కొరత

బూర నర్సయ్య గౌడ్ అనేకమార్లు ఎయిమ్స్ ప్రాజెక్టు తీసుకొచ్చానని గొప్పలు చెప్పుకున్నారు. కానీ ప్రస్తుతం ఎయిమ్స్‌లో పూర్తి వైద్యసేవలు అందడం లేదని తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు ప్రధాన కేంద్రంగా ఉండే యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎయిమ్స్‌లో నేటికీ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వైద్య సేవలు అందించడానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసింది. పూర్తిస్థాయిలో డాక్టర్లు సిబ్బంది సేవలు లేకపోవడంతో వారు హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి లేక నిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. దీంతో పేదవాళ్లకు వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గంగానదికి ఇచ్చిన ప్రాధాన్యత.. మూసీకేదీ ?

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గంగానదికి ఇచ్చిన ప్రాధాన్యతలో పావు భాగం కూడా మూసి ప్రక్షాళనకు కేటాయించలేదు. ఈ ప్రాంతం వారు కలుషిత నీటితో అనేక బాధలు పడుతుంటే బూర నర్సయ్య గౌడ్ గతంలో తన ఐదేళ్ల ఎంపీ పదవీకాలంలో మూసి ప్రక్షాళన కోసం నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు భావిస్తున్నారు.

ఆయిల్‌ఫామ్ తోటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా ఉద్యాన వన అధికారి జి. అన్నపూర్ణ

నవతెలంగాణ-భువనగిరి



వేసవిలో ఆయిల్ పామ్ తోటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి జి. అన్నపూర్ణ శుక్రవారం ప్రకటనలో రైతులకు సూచించారు. జిల్లాలో సుమారు 750 మంది రైతులు 3,600 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తున్నారని, ఈ తోటల పట్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే చెట్లు వృద్ధి చెందుతాయన్నారు. వేసవిలో ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నందున నీటి విషయంలో యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. ఒకటి నుండి 3 సంవత్సరాల వయస్సు గల తోటలలో మూడు అడుగుల దూరంలో జనుము, పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలన్నారు. అందువలన చెట్టుకు చల్లదనంతో పాటు ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మొక్కకు ఇరువైపులా 40 లీటర్ల డిస్చార్జ్ అయ్యే మైక్రో జెట్లు అమర్చుకోవాలని, వేసవిలో చిన్నమొక్కలకు రోజూ సుమారు వంద నుండి 150 లీటర్ల నీరు అందించాలన్నారు. మూడేళ్లలోపు వయస్సున్న ఆయిల్పామ్ మొక్కలలోని పువ్వు గుత్తులు ప్రతి నెలా రెండు సార్లు తొలగించాలన్నారు. రైతులకు అందించిన డైరీలలో సూచించిన విధంగా పోషకాలను తప్పనిసరిగా మొక్కలకు అందించాలని, నీరు తక్కువ అయినా గానీ ఎట్టి పరిస్థితిలో చెట్టు మరణించదన్నారు. తిరిగి నీరు అందిస్తే కొత్త ఆకులు వేసి చిగురిస్తుందని, కావున రైతులు ఈ వేసవిలో తమ తోటలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆమె కోరారు.

వేగంగా ధాన్యం కొనుగోళ్లు

- అదనపు కలెక్టర్ పి బెన్ షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల సజావుగా, వేగంగా జరుగుతున్నాయని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ శాలోమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 323 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్ల జరుగుతున్నాయని, దీనితో పాటు అదనంగా గుండాల మండలం వంగాల గ్రామంలో ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 8,483 మంది రైతుల నుండి 85,549 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 35 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతు కల్పించడం జరిగిందని, ప్రతి కేంద్రంలో 25 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, మిల్లర్ల కోసం కొనుగోలు కేంద్రాల దగ్గరలో ఉన్న ఎ.ఎం.సి. గోదాములను తెరవడం జరిగిందన్నారు. మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేయవద్దని ట్రేడర్స్ కు హెచ్చరిక చేయడం జరిగందని, ఈ విషయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో వరికోత యంత్రాల కాంట్రాక్టర్ల ఒత్తిడి వలన రైతులు పంట చేతికి రాకముందే ముందే కోసి కొనుగోలు కేంద్రాలకు తెస్తున్నారని, తద్వారా తేమ శాతం ఎక్కువగా ఉంటుందన్నారు. పూర్తిగా వరి గింజ రాదని, ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పుడు పంట కోయాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని, రైతులు త్వరపడి ముందుగా కోయరాదని సూచించారు. ప్రతి మండలంలో ధాన్యం కొనుగోళ్ల సమస్యల పట్ల మండల స్పెషల్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లు కొనుగోలు కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతున్నదని తెలియచేస్తూ అలాగే ఎలాంటి సమస్యలు, ఫిర్యాదులు అయినా టోల్ ఫ్రీ నెంబరు 7995120554 ద్వారా తెలపాలన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని ఎఆర్‌టీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా కోరారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆటో కార్మికులతో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు. 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జహంగీర్ ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు బత్తుల దాసు, ఎమ్‌డి.జానీ, రావుల శ్రీకాంత్, దేశెట్ల జంగయ్య, రావుల శ్రీశైలం, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, దాసరి లింగయ్య పాల్గొన్నారు.

ఆత్మహత్యకు దారితీసిన లైంగిక సంబంధం !

నవతెలంగాణ-రాజపేట

వివాహేతర సంబంధం ఇద్దరి ఆత్మహత్యలకు దారితీసిన ఘటన రాజపేటలో చోగుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం కుటుంబ సభ్యులెవరూ ఇంట్లో లేని సమయంలో రాజపేట జంగాల కాలనీకి చెందిన చింతల పూలేందర్, బచ్చన్న పేటకు చెందిన కనకలక్ష్మి అనే మహిళతో వివాహేతర సంబంధంలో ఉన్న సమయంలో పూలెందర్ భార్య గమనించి ఇంటికి తాళం వేసి ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళింది. ఆ సమయంలో పూలేందర్ మరియు కనకలక్ష్మిలు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈతకు వెళ్లి తండ్రీ కొడుకులు మృత్యువాత

నవతెలంగాణ-మోటకొండూర్



ఈతకు వెళ్లి తండ్రీ కొడుకులు మృత్యువాత పడిన విషాధ ఘటన మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులది ఆత్మకూరు మండలం, రాయిపల్లి గ్రామంగా గుర్తించారు. ఈ ఘటనకు గల పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం పలు మండలాలకు చెందిన బీఆరెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శుక్రవారం యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లోకి రాగ ఆయన కండువాలు కప్పి పార్టి లోకి ఆహ్వానించారు. పార్టిలో చేరిన వారిలో మోటకొండూరు మండలం మాటురు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ ఏల్లందుల మల్లేష్, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్లపల్లి సత్యనారాయణ, తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒంకరి ప్రసాద్, బీఆరెస్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, యూత్ ప్రసిడెంట్ జంగిర్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చీర శ్రీశైలం, నాయకులు సిస మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

- జెడ్పీ సీఈవో శోభారాణి

నవతెలంగాణా-భువనగిరి

వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి సూచించారు. శుక్రవారం స్థానిక జడ్పీ కార్యాలయ సమావేశం హాల్లో జిల్లాలో తాగునీటి సమస్య, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య ఏర్పడకుండా పూర్తిస్థాయిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. అదేవిధంగా 2024 జూన్ నెల నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిఇఓ నారాయణరెడ్డి .మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్. శివకుమార్ జిల్లా పరిధిలోని ఎంపీడీవోలు ఎంఈఓలు పాల్గొన్నారు



జహంగీర్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో గురువారం రాత్రి జరిగిన రోడ్ షోలో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని, ఆలేరు మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్ షో, సమావేశం అనంతరం, శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎన్నికలలో ఖర్చుల నిర్వహణ కొరకు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ నవీన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఆలేరు పట్టణంలో గురువారం సీపీఐ(ఎం) మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను కులాల పేరుతో ,మతాల పేరుతో విభజిస్తూ బిజెపి కేంద్రంలో పాలన చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల, పట్టణ కార్యదర్శిలు ధూపటి వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, సీఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, గనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్ , మొరిగాడి మహేష్,జూకంటి పౌల్, ఉస్మాన్ షరీఫ్, నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, మొరిగాడి అశోక్, మొరిగాడు ఆంజనేయులు, మురిగాడి రాజు, మొరిగాడి లక్ష్మణ్,చెన్న రాజేష్, మహేష్, బోమ్మ కంటి బాలరాజు, ఎండి అమీర్, రాజు, నాగరాజు, ఆవాజ్ నాయకులు మతిన్, కలీల్, అఖిల్, ఓ ఎఫ్ ఐ నాయకులు మొరిగాడి మౌర్య, గాడి పెళ్లి ప్రశాంత్, మద్దల కుమార మండల కమిటీ సభ్యులు నల్లమస తులసయ్య,సుదగాని సత్యరాజయ్య, జుకంటి పౌలు, పిక్క గణేష్,సంఘీ రాజు, బుగ్గా నవీన్, దాసి శంకర్, నిడిగొండ వాలి, చౌడబోయిన యాదగిరి, అందే అంజయ్య, ఉపేంద్ర,తిగల వెంకటేష్, బోడ భాగ్య, హనుమంతు, మేకల బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట



భువనగిరి లోక్ సభ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, చట్ట సభకు పంపించాలని కోరుతూ రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ నిజాయితీతో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి ఎండి జహంగీర్ అని ప్రస్తుతం పార్లమెంటు భువనగిరి స్థానానికి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర పార్టీల అభ్యర్థులు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప ప్రజాసేవ చేయరని, అదే సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటేస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై మరింత ఉద్యమం చేస్తారని అలాంటి అభ్యర్థికి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని వారు ప్రజలను కోరారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఓట్లను కొనుగోలు చేసి ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్నారని అలాంటి అవకాశవాద పార్టీల అభ్యర్థులను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి హామీ, వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి జహంగీర్ కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు నాగటి మహేష్, సిపిఎం నాయకులు నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్, ఏబూషి రవి, బల్లెం సత్తయ్య, మానుపాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకున్ని ఎంపీగా గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్



ప్రజా ఉద్యమ నాయకుడు ఎండి జహంగీర్‌ను భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజులు కోరారు. శుక్రవారం సుంకిశాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యవసాయ మార్కెట్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని ఎంపీగా గెలిస్తే నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలతో ఏమాత్రం సంబంధంలేని అనేకమంది వివిధ రాజకీయ పార్టీల పేరుతో ఈ ఎన్నికల్లో ముందుకు వస్తున్నారని వారు ఏనాడు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పనిచేసిన పరిస్థితులు లేవని కేవలం వాళ్ల ఆస్తులను కాపాడుకోవడం వాటిని మరింత పెంచుకోవడం కోసం ఈ ఎన్నికల్లో ముందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మొగిలి పాక బొందయ్య, పోలేపల్లి వెంకయ్య పోచమ్మ అలివేలు, రేణుక, పద్మమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదులు, సూచనలపై అబ్జర్వర్‌ను సంప్రదించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికలకు సంబంధించిన సూచనలు, ఫిర్యాదులకై జనరల్ అబ్జర్వర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి మణిపూర్ క్యాడర్ చెందిన రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ ఐఏఎస్ జనరల్ అబ్జర్వర్ గా నియమించబడి ఈనెల 24న వచ్చినట్టు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగాం, ఇబ్రహింపట్నం అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఓటర్లు, ఆయా పార్టీలు, అభ్యర్థులు పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సూచనలు, ఫిర్యాదులు చేయదలచిన వారు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సెల్ ఫోన్ నెంబరు 9963469221 ద్వారా సంప్రదించవచ్చునని, యాదాద్రి భువనగిరి కలెక్టరు కార్యాలయంలోని ఫస్ట్ ఫ్లోర్ లోని స్టేట్ ఛాంబర్‌లో ప్రతి రోజూ సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల మధ్య వారిని కలిసి ఫిర్యాదులు, సూచనలు అందచేయవచ్చునని తెలిపారు. జనరల్ అబ్జర్వర్‌కు లైజనింగ్ అధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి పి.రాజారామ్ ఫోన్. 9000368915 వ్యవహరిస్తారని తెలిపారు.

బాగుపడ్డది కేసీఆర్ కుటుంబమే

- ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు పెన్షన్లను ఇవ్వలేని ప్రభుత్వం10 సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని కేసీఆర్ కుటుంబ పాలనలో కేసీఆర్ కుటుంబం బాగుపడ్డది తప్ప ప్రజలు తెలంగాణ నిరుద్యోగులు బాగుపడలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పోచంపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి నేతాజీ చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి గడ్డపై మూడోసారి కాంగ్రెస్ జెండా ఎరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి 30 కోట్లు మంజూరు చేయించి క్రాపు విలేజిగా హెరిటేజ్ గ్రామంగా అభివృద్ధి చేయడమే నా కర్తవ్యం అన్నారు. భువనగిరిఎంపీ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనని ఆదరించి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం కళ్లెం రాఘవరెడ్డి మరి నరసింహారెడ్డి సామ మోహన్ రెడ్డి తడక రమేష్ భారత లవ కుమార్ కర్నాటి బాలరాజు గునిగంటి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌన్

రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆలేర్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం రాత్రి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి పట్టణంలోని కనకదుర్గ ఆలయం నుండి రైల్వే గేట్ వరకు రోడ్‌షో నిర్వహించారు. డబ్బు చెప్పులతో బాణాసంచా కాల్చుతూ నృత్యం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే గేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ప్రజలను కులాల పేరుతో మతాల పేరుతో విభజిన చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలలో కోట్ల రూపాయల కుమ్మరించి, కులాల్ని మతాల్ని వాడుకొని ఎన్నికలలో రాజకీయ లు చేస్తున్నారు అన్నారు.అమాయక ప్రజలను డబ్బుల ఆశ చూపి మభ్యపెట్టి మాయ చేస్తున్నారన్నారు. భువనగిరి పార్లమెంటు చరిత్రలో మూడుసార్లు ఎన్నికలు జరగగా, సార్లు కోమటిరెడ్డి బ్రదర్స్ ఎన్నికయ్యారని అభివృద్ధి చేశారని వివరించారు. ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు , గంద మల్ల రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలకు ప్రజలే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతు

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని అల్లిపురంలో నలుగురు బీఫార్మసీ చదివే విద్యార్థులు ఊరి బయట బావిలో ఈత కొట్టేందుకు వెళ్లి అందులో ఒకరు గల్లంతైన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కోదాడలో ఓ ప్రయివేట్ కళాశాలలో బీఫార్మసీ జరుగుతున్న విద్యార్థులు నలుగురుఅల్లిపురంలోని స్నేహితురాలు వివాహానికి వచ్చారని,నలుగు విద్యార్థులు ఈతకు వెళ్ళగా అందులో ఖమ్మం జిల్లా వైరా అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన అకిరానందు బాబు బావిలో మునిగిపోయి పైకి రాకపోవడంతో ఆందోళనకు గురైన మిగతా ముగ్గురు స్నేహితులు గ్రామంలోకి వచ్చి సమాచారం ఇవ్వగా గ్రామస్తులు వెళ్లి బావిలో ఎంత వెతుకున విద్యార్థి ఆచూకీ తెలియక పోవడంతో, వలల సహాయంతో వెతికిన ఫలితం పోయింది.తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.బావిని లోతుగాఉండడంతో లోపలికి వెళ్లి వెతికేందుకు ఈత గాండ్లు భయపడుతున్నారు.ఈవిషయంలో తమకు సమాచారం లేదని పోలీసులు తెలిపారు.

పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన నోముల లింగమ్మమాచర్ల లింగమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరువురి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అంద జేశారు. అనంతరం మండలంలోని గోరింకలపల్లి గ్రామానికి చెందిన కొమ్మనబోయిన లక్ష్మయ్య, మర్రురు ఎంపీటీసీ దాసరి వీరార్జున్‌రెడ్డి తండ్రి దాసరి సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటుండగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసు కున్నారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



అవకాశవాద, మతోన్మాద పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



అవకాశవాద, మతోన్మాద పార్టీలను ఓడించి సీపీఐ(ఎం)ను గెలిపించాలని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని పహాడీ నగర్, బంజారా హిల్స్, తారకరామా నగర్, హనుమాన్ వాడ, రాంనగర్ పురవీధుల్లో కళాకారుల డప్పు చప్పుల నృత్యాలతో కొనసాగుతూ ర్యాలీ, కార్నర్ మీటింగ్లను నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. ప్రజల భవిష్యత్తు నిలబడే ఎన్నికలని అన్నారు. అందరూ రాజకీయ విధానాన్ని చూడాలని వారన్నారు. సీపీఐ(ఎం) ప్రజల కోసం పోరాడుతున్న పార్టీ అని అన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో విరోచితమైన పోరాటాలు నిర్వహించిన ప్రాంతమని వారు అన్నారు. పట్టణ కేంద్రంలో బట్టుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం పేదలకు ఇవ్వాలని ఉద్యమాలు నడిపి కేసులు, నిర్బంధాలను ఎదుర్కున్నారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఈ ప్రాంతంలో పేద ప్రజల పక్షాన నిరంతరం సీపీఐ(ఎం) ఉద్యమాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. బీజేపీ 10 సంవత్సరాలు పరిపాలన చేసి పేద ప్రజల నడ్డి విరిచే విధంగా నిత్యవసర ధరలు రూ.450 ఉన్న గ్యాస్ ధర రూ.1100 చేసిందని రూ.80 ఉన్న నూనె ధర రూ.200 పెంచిందని అన్నారు. ధరల నియంత్రణ చేసే అధికారం బీజేపీకి ఉన్నప్పటికీ ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని వారు అన్నారు. ఏనాడు ప్రజా ఉద్యమ క్షేత్రంలో ప్రజా సమస్యల పైన పోరాడని వాళ్లు కూడా ఈ ఎన్నికల్లో వచ్చి పోటీ చేస్తున్నారని వారన్నారు. అటువంటి పార్టీలను ఓడించాలని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ప్రస్తుత బిజెపి అభ్యర్థి ఎటువంటి అభివృద్ధి చేయకుండా కాలం వెళ్లదీసి కండువా మార్చి బిజెపిలోకి వచ్చారని వారన్నారు. అటువంటి వ్యక్తిని ఈ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో భూ పోరాటాలు, జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పాదయాత్రలు బస్సు యాత్రలు అనేక ఉద్యమాలు నడిపామన్నారు. ప్రజా సమస్యలపై గలమెత్తే కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపాలనన్నారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ,పీజీ కళాశాలలు లేని పరిస్థితి ఉన్నదని ఆ తీవ్రంగా కాంగ్రెస్ బీజేపీ టీఆర్ఎస్ లను విమర్శించారు. జిల్లాలో ఉన్న పేద విద్యార్థులు ఉన్నత విద్య నోచుకోలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రజానాట్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్ల ముత్యాలు, సిపిఎం పట్టణ నాయకులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, చింతల శివ, కొత్త లక్ష్మయ్య, ప్రజానాట్య మండలి కళాకారుల బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లు.?

- మిర్యాలగూడ బీఆర్ఎస్‌కు భారీ షాక్...?
- పార్టీని వీడనున్న ముఖ్య నేతలు
- గుత్తా నేతృత్వంలో పార్టీ మార్పు
- నేడే, రేపో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి గడ్డుకాలం ఎదురవుతుంది. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం జోరుగా సాగుతున్న సమయంలో గులాబీ శ్రేణులు ఒక్కొక్కరు పార్టీని వీడుతున్నారు.మిర్యాలగూడ నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కండువా మార్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, బీఆర్ఎస్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షుడు కూరాకుల చినరామయ్య, మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మెన్ గార్లపాటి నిరంజన్‌రెడ్డితో పాటు కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్, మైనార్టీ జిల్లా నాయకులు మదార్‌బాబాతోపాటు నీటి సంఘం మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డిలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఇప్పటికే ప్రకటన చేశారు. తాజాగా మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్‌తోపాటు మాజీ చైర్మెన్ మెరుగు రోశయ్య, 18 మంది కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు పార్టీని వీడేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కాంగ్రెస్‌లో చేరేందుకు మూడు నెలలుగా అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ పట్టణ కాంగ్రెస్ కమిటీ వ్యతిరేకించడంతో వీరి చేరిక ఆలస్యమైంది. ప్రస్తుతం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేయడంతో ఆయన పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం కొన్ని రోజులుగా జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో అతని సారథ్యంలోనే పట్టణానికి చాలా మంది కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ప్రచారం నడుస్తుంది.అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం చైర్మెన్ భార్గవ్‌తో పాటు అతని అనుచరులు సుమారు 25 మందికిపైగా హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం.

నేడే రేపో కాంగ్రెస్‌లో చేరిక...

బీఆర్ఎస్ ముఖ్య నేతలు సుమారు నియోజకవర్గంలలో సుమారు 40 నుంచి 50 మంది ఆపార్టీకి గుడ్‌బై చెప్పి నేడో రేపో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రధానంగా బీఆర్ఎస్ నేతల చేరికను కాంగ్రెస్ పట్టణ కమిటీ వ్యతిరేకిస్తూ స్థానిక ఎమ్మెల్యే ద్వారా జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.ప్రస్తుతం కాంగ్రెస్ క్యాడర్ బలంగా ఉందని అసెంబ్లీ ఎన్నికల్లో 50వేల మెజారిటీ వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా దానికంటే ఎక్కువగా కాంగ్రెస్ అభ్యర్థికి తీసుకొస్తామని చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పార్టీలో చేరికల విషయంపై అభ్యంతరాలు పెట్టవద్దని చేరికలను ప్రోత్సహించాలని చేరికల కమిటీని కూడా నియమించింది.ఈ నేపథ్యంలోనే శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీప బంధువు కావడం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గుత్తా సుఖేందర్‌రెడ్డిని స్వయంగా కలవడంతో కాంగ్రెస్‌లో చేరేందుకు మార్గం సులభమైనట్లు సమాచారం.ఆయన నేతృత్వంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు నేడో రేపో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం.

ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీసభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-కేతెపల్లి



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య ప్రజలను కోరారు.శుక్రవారం కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో పార్టీ ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధి కార్మికులతో మాట్లాడారు.పార్లమెంట్ పరిధిలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా నేటికీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి పోరాడుతున్న జహంగీర్‌కు ఓటేసి ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు.మూసీ పరివాహక ప్రాంతంలో కాలుష్య సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మూసి జల కాలుష్యాన్ని అరికట్టాలని మూసి పరివాహక ప్రాంతంలో గోదావరి జలాలను అందించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని ప్రజల కోసం పోరాడే వారికి అవకాశం ఇస్తే సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందన్నారు.ప్రజలు ఒక్కసారి ఆలోచించి పదవుల కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు.దేశంలో బీజేపీ రెండోసారి అధికారం వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారారని రైతులు కూలీలుగా మారారన్నారు.వ్యవసాయరంగాన్ని ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటుపరం చేయడం కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా ఎండగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ బొజ్జ చిన వెంకలు మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్యమండల కమిటీ సభ్యులు లక్కపాక రాజు, గూడపురి వెంకటయ్య, బొప్పని నాగేందర్, పాల్వాయి సైదులు, కూకుట్ల శాంతమ్మ, భాషమ్మ పాల్వాయి ఉపేందర్, పాల్గొన్నారు.

31 నామినేషన్లకు ఓకే చెప్పిన ఈసీ

- 25 నామినేషన్ల తిరస్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఘట్టం గురువారంతో ముగిసింది.నల్లగొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 56 మంది అభ్యర్థులు 114 సెట్ల నామినేషన్లు వేశారు. కాగా శుక్రవారం నామినేషన్ల పరిశీలన అనంతరం 25 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురి కాగా 31 మంది అభ్యర్థుల నామినేషన్లను ఈసీ అంగీకరించింది.

2043కిలోల గంజాయి దగ్ధం

- గంజాయి విలువ రూ.5.10కోట్లు
- మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే జిల్లా పోలీసుల లక్ష్యం
- గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమరవాణాపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపడంతో పాటు గంజాయి అక్రమనివారణపై నిరంతర నిఘా పెడుతున్నట్టు ఎస్పీ చందనాదీప్తి అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో 39 కేసులలో 2043 కేజీల గంజాయిని సీజ్ చేసికోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మానుష్యంగా జనావసానికి దూరంగా ఉన్న నార్కట్‌పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్‌రేంజ్ నందు శుక్రవారం ఎస్పీ డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే తమ లక్ష్యమన్నారు. పోలీసులు గంజాయి అక్రమ సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా పెడుతూ 39 కేసులలో 2043 కిలోల గంజాయిని సీజ్ చేసి నిర్వీర్యం చేశామన్నారు.జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా , వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నామన్నారు.మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలుపాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.యువత తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్ నాశనం అవుతుందన్నారు.యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని చెప్పారు.జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండాజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరాచేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ 8712671111కి సమాచారం తెలపాలని కోరారు.

ఓపెన్ టెన్త్ పరీక్షలా... ఓపెన్ క్యాష్ పరీక్షలా

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈనెల 25వ తేదీ నుంచి నల్గొండ జిల్లాలో ప్రారంభమైన ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షలు ఓపెన్ క్యాష్ పరీక్షలుగా మారాయని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కొంత మంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లాస్థాయి అధికారులు, ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల కన్వీనర్‌లు కలిసి ఓపెన్ క్యాష్ పరీక్షలుగా మార్చారని పేర్కొన్నారు. జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఓపెన్ టెన్త్ పరీక్షల ప్రాంతాల్లో కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని కోరారు. రెగ్యులర్‌గా బడికి పోలేక ఇబ్బంది పడుతూ కనీసం ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు రాసి అయిన విద్యాభ్యాసం కొనసాగించాలనే ఆశతో వస్తున్న బడుగు బలహీన పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఆ విద్యార్థినీ విద్యార్థుల రక్తాన్ని తాగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల కన్వీనర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ పరీక్షల్లో నిజమైన విద్యార్థులకు బదులు మరొకరు వచ్చి పరీక్షలు రాయడం.. ఇలా రాయడానికి సెంటర్‌లో సహకరించాలంటే ఒక్కో పరీక్షకు 1000నుంచి రూ. 2వేలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారికి తెలిసినా తెలియనట్టుగా వ్యవహరించడం దేనికి సంకేతమన్నారు.నల్లగొండ జిల్లావ్యాప్తంగా ఒపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు ఒక వ్యాపారకేంద్రాలుగా మారాయన్నారు.విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పరీక్షాకేంద్రంలో తరగతిగదిలో సంచులు పట్టుకుని డబ్బులు వసూలు చేయడం చాలా దుర్మార్గమన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారిపై, ఒపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల నిర్వాహణ అధికారి పై సమగ్ర విచారణ జరిపి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

29న సీపీఐ(ఎం) పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 29న మిర్యాలగూడలో నల్గొండ పార్లమెంట్ స్థాయి సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న ఎస్పీ కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల, పట్టణ కార్యదర్శులు మండల,పట్టణ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల ఫ్యాక్షన్ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు నల్గొండ పార్లమెంటు పరిధిలోని సూర్యాపేట, నల్గొండ, కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని కోరారు ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశం జయప్రదం చేయాలని కోరారు.

వేసవి సెలవుల్లో పాఠశాలలో పనులు పూర్తి చేయాలి

- ఆధునీకరణ పనులను పరిశీలించిన డీఈవో

నవతెలంగాణ-మిర్యాలగూడ



వేసవి సెలవుల్లోనే అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. శుక్రవారం మండలంలోని యాద్గారిపల్లి ప్రాథమిక పాఠశాల మూత్రశాలల ఆధునీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. టైల్స్, బేసిన్స్ నాణ్యమైన కంపెనీ ద్వారా మాత్రమే కనుగోలు చేయాలని పేర్కొన్నారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిఫికేషన్, తాగునీటి సౌకర్యం, మైనర్ రిపేర్లు, మూత్రశాలల ఆధునికీకరణ, అవసరాన్ని బట్టి నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకొని తరచుగా పాఠశాలలు సందర్శించి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా చేయిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఆదినారాయణ ను అభినందించారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

దేశంలో కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల సమస్యల్ని పరిష్కరించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు.చిట్యాల పట్టణ కేంద్రంలోని అయూబ్‌నగర్‌కాలనీలో శుక్రవారం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపు కోసం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు జాతీయబ్యాంకులలో తీసుకున్న రుణాలు,లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసి రైతాంగాన్ని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ధాన్యం కొనుగోలుకేంద్రాల్లోని రైతులను, హమాలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు శీలా రాజయ్య, గోకుల వెంకట్‌రెడ్డి, రమేశ్, లక్ష్మీ ఖాశీం,గౌసియా, షరీఫ్, శ్రీను, యాదమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారంలోగా కాంటాలు పూర్తి చేయాలి

- జెడ్పీ సీఈఓ అప్పారావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో ఎగుమతి వేగం పెంచి ఆదివారంలోగా కాంటాలు పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో అప్పారావు అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన డిప్యూటీ సీఈఓ శిరీషతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభించిన తర్వాత 14 ట్రక్ షీట్ల ద్వారా 3350 కింటాల ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయడం జరిగిందని నిర్వాహకులు వివరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ వచ్చిన వెంటనే కాంటాలు వేయాలని సూచించారు.తూకంలో తేడా రాకుండా జాగ్రత్త తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, మండల వ్యవసాయఅధికారి కృష్ణసందీప్, పంచాయతీ కార్యదర్శి అఖిల్, సీసీ చెన్నయ్య, స్వరూప, ఏఈఓ మనోజ్, నిర్వాహకులు ధనలక్ష్మీ, లలిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

వేసవిలో మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని జెడ్పీ సీఈవో అప్పారావు అన్నారు.వాటర్ డే సందర్భంగా మండలపరిధిలోని సింగారెడ్డిపాలెంలో మొక్కలకు నీళ్ల పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రతి శుక్రవారం వాటరింగ్ డేను తప్పక నిర్వహించాలని తెలిపారు.

వాడవాడనా మేడే నిర్వహించాలి


నవతెలంగాణ-మునగాల



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను వాడవాడనా ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం పిలుపునిచ్చారు.శుక్రవారం మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) అనుబంధ సంఘం సమావేశం షేక్ దస్తగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదిస్తూ బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దించి తగిన విధంగా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికసంఘం గౌరవ అధ్యక్షులు షేక్‌పాషా, మండలకార్యదర్శి ఎం.నాగేంద్రబాబు,షేక్ సైదా,సెంట్రింగ్ యూనియన్ మండల నాయకులు కోళ్ల ఆంజనేయులు, సురభి రమేష్, అల్లి నాగరాజు,పాల్గొన్నారు.

అంజిరెడ్డిని పరామర్శించిన నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తిప్పర్తి మండలంలోని అంతయ్యగూడెంలో నన్నూరి అంజిరెడ్డిని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు నారిఐలయ్య శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజిరెడ్డితో తనకున్న 35 సంవత్సరాల పరి చయాన్ని, ఆయనతో కలిసి చేసిన పోరాటాలను, భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, కూలి ప్రజల్ని ఐక్యం చేసి కూలీల కూలి రేట్ల పెంపు కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు.అనేక ఉద్యమాలలో కలిసి పని చేశానని, అలాంటి వ్యక్తి ఆరోగ్యం క్షీణించడం చాలా బాధాకరంగా ఉందన్నారు.తిప్పర్తి మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం అంజిరెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

మణికంఠ ఫుట్ వేర్ దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో మెయిన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన మణికంఠ ఫుట్ వేర్ దుకాణాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రెస్‌క్లబ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొండమల్లేపల్లి





ప్రెస్ క్లబ్ మండల నూతన కమిటీని ఈనెల 24న పట్టణంలోని స్థానిక పాలసీతల కేంద్రంలో సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో వివిధ పత్రికల 18 మంది విలేకరులతో కలిసి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షునిగా ఏర్కొండ రాము, ఉపాధ్యక్షుడిగా బొడ్డుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా నంద్యాల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా ఎస్కే మోహినుద్దీన్, కోశాధికారిగా సిలువేరు శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చేపూరి కార్తీక్, భూతరాజు ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా పెద్ద శెట్టి మహేందర్, కుమ్మంగిరి,కొర్ర నాగరాజు, రామావత్ సేవ, తోటపల్లి శ్రీనివాస్, భూతరాజు సైదులు, ఆడెపు సతీష్ ,పి శేఖర్, ఎండి ఖదీర్, ఖాదర్, జాగటి జనార్ధన్ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఏరుకొండ రాము మాట్లాడుతూ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా తనను ఎన్నుకున్న వివిధ పత్రికల విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఏప్రిల్ 27. 2024 | www.navatelangana.com



ఎద్దులపందాలు ప్రారంభం

నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలోని రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శుభవార్త దేవాలయంలో మేరీమాత ఉత్సవాల సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎద్దుల పందాలు శుక్రవారం అటహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కాంగ్రెస్ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి,చర్చి ఫాదర్ మార్టిన్ పసల ప్రారంభించారు.ఈపోటీల్లో తెలుగు రాష్ట్రాల నుండి 55 జతల గిత్తలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటా ఇక్కడ నిర్వహిస్తున్న ఎద్దులపందాలకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ప్రాచర్యం ఉంది. ఎండలు తీవ్రంగా ఉన్నందున సాయంత్రం నుండి పొద్దుపోయే వరకు ఫ్లడ్‌లైట్ల వెలుగులో పోటీలు నిర్వహిస్తారు.పోటీలు తిలకించేందుకు చుట్టుపక్కల మండలాల నుంచి వందలాది మంది తరలివస్తారు. ప్రారంభ కార్యక్రమంలో నిర్వాహణకమిటీ కన్వీనర్ జయభారత్ రెడ్డి, అదూరి మధుసూదన్‌రెడ్డి, మర్రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి,అల్లం బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జహంగీర్ పర్యటనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటన విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌ఆర్ వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నార్కట్‌పల్లి మండలంలో ఏపీ లింగోటం, తొండ్లాయి, నార్కట్‌పల్లి టౌన్,ఔరవాణి, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామన్నారు.ప్రచారానికి అభ్యర్థి ఎండి జహంగీర్ రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.కార్మికులు, కర్షకులు, కూలీలు, పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు,వైస్‌ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, దండు రవి, కుమ్మరిశంకర్ పాల్గొన్నారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు బీజేపీ, దాని మిత్రులను ఓడించాలి

- వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులను గెలిపించండి
- ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-కోదాడరూరల్

రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో దాని మిత్రపక్షాలను ఓడించి వామపక్ష ,లౌకిక, ప్రజాతంత్రశక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.అధికారంలోకి వచ్చినబీజేపీ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు జరగకుండా దేశంలో మతం పేరుతో మారణ హోమం సృష్టించి దళితులు,గిరిజనుల మహిళలపై దాడులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.గడిచిన



పదేండ్ల కాలంలో మోడీ దేశాన్ని సర్వనాశనం చేసి స్వదేశీ విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేశారని విమర్శించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తీసివేయాలని కుట్రలో భాగంగా ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదం,ఫెడరలిజం, రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధర పెంచి రైతాంగం పేద ప్రజలపై భారాలు మోపారని ఆందోళన వ్యక్తం చేశారు.తన ఎన్నికల వాగ్దానంలో నల్లధనం వెనక్కు తెస్తానని చెప్పి దాన్ని అమలు చేయకపోగా నల్ల కుబేరులకు దేశాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు.రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ అప్పుల పాలు చేసి అంధకారంలోకి కేసీఆర్ నెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో మోడీ సర్కార్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, పట్టణ సభ్యురాలు కుక్కడపు నళిని, తదితరులు పాల్గొన్నారు.





పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఎన్నికల పరిశీలకులకు వివరించారు. శుక్రవారం తన చాంబర్‌లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ, జిల్లా వ్యయ పరిశీలకులు కళ్యాణ్‌కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోఘ జీవన్ గాంకర్, సూర్యాపేట కలెక్టర్ ఎస్. వెంకటరావు, నల్లగొండ ఎస్పీ చందన దీప్తి, సూర్యాపేటఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, పోలీసు, రెవెన్యూ అధికారులతో పార్లమెంట్ ఎన్నికలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎన్నికల ప్రణాళికపై ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు, అసెంబ్లీ సెగ్మెంట్లు, మండలాలు సమస్యాత్మక కేంద్రాలు, ఎన్నికల విధులు నిర్వహించేందుకు నియమించిన సిబ్బంది, నోడల్ టీములు, తదితర అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్‌ఓ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది ఎన్నికలు

- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్
- బీబీనగర్ ఏయిమ్స్‌పై వివక్షత చూపుతున్న కేంద్రం
- పార్లమెంట్లో కమ్యూనిస్టుల సంఖ్య పెంచాలి

నవతెలంగాణ-బీబీనగర్



మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అని భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మక్తానంతారం, వెంకిర్యాల, రాఘవాపురం, రాహింఖాన్ గూడెం, బీబీనగర్ మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కమ్యూనిస్టులు గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది కేవలం ఎర్రజెండా మాత్రమే అని అన్నారు. మండలంలోని సగానికి పైగా గ్రామాలు మూసి కలిసి నీటితో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మూసీ కలుషిత జలాలపై పార్లమెంట్లో తన గళం వినిపించడానికి తనకు ఒక అవకాశం కల్పించాలని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర విభజనలో భాగంగా నాటి ప్రభుత్వం రాష్ట్రానికి ఎయిమ్స్ ఆస్పత్రికి కేటాయిస్తే ఏయిమ్స్ ఆస్పత్రి పై కేంద్ర బీజేపీ ప్రభుత్వం వివక్ష చుపుతుందని అన్నారు. పేదలకు అత్యధికమైన వైద్య సేవలు పొందకుండా చూస్తుందని అన్నారు. తక్షణమే ఎయిమ్స్ నిధులు విడుదల చేసి 42 విభాగాలలో ఓపితోపాటు ఐపీ సేవలు పూర్తిస్థాయిలో అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాసేవే పరమావదిగా పనిచేస్తున్న కమ్యూనిస్టుల సంఖ్య పార్లమెంట్లో పెంచాలని ఆయన కోరారు. తాను ఎంపీగా గెలిపించినట్లయితే బీబీనగర్ మండల వ్యాప్తంగా వ్యాపించి ఉన్న నార్నే ఎస్టేట్ భూములపై సమగ్ర విచారణ చేపటిస్తానని హామీ ఇచ్చారు. ఎయిమ్స్ లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కావున ప్రజలు, యువత తమ విలువైన ఓటును ఆలోచన చేసి, ప్రజా సమస్యలపై పోరాడి ప్రజాభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని మరోమారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్, పాలడుగు భాస్కర్, కొండమడుగు నరసింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ,నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, వెంకటేష్, రేసు రామచంద్ర రెడ్డి, బాలబోయిన జంగయ్య, ఎస్ డి ఉమర్, ఎల్లంల సత్యనారాయణ, ఎర్రోళ్ల రంజిత్, బండారు శ్రావణ్, బండారు శ్రీరాములు, మేకల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవేపై బస్‌షెల్టర్లు

- నిలువ నీడలేక ప్రయాణికులకు తప్పని తిప్పలు
- బస్సుల కోసం ఎండలో పడిగాపులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని 65జాతీయ రహదారి వెంట వున్న గ్రామాల్లో బస్ షెల్టర్లు కరువయ్యాయి.రోడ్డు వెంట నిలువ నీడ లేకపోవడంతో ప్రయాణికుల తిప్పలు అంత ఇంతగా లేవు.బస్సుల కోసం రోడ్లపై ఎర్రటి ఎండలోనే పడిగాపులు కాస్తున్నారు.65 జాతీయ రహదారి విస్తరణ అనంతరం ప్రయాణికుల తిప్పలు మరింత అధికమయ్యాయి.హైవే వెంట మాధవరం, నేలమర్రి, ఇందిరానగర్, మొద్దులచెర్వు, తాడువాయి, మునగాల,బరాఖత్‌గూడెం,ముకుందాపురం.ఆకు పాముల.కిష్టాపురం బస్‌స్టాప్‌ల్లో ప్రయాణికులకు నిలువ నీడలేదు.వేసవి కాలంలో వచ్చిందంటే వారి భాధలు వర్ణణాతీతం. ఎంత సేపైనా బస్సుల కోసం ఎదురు చూస్తూ రోడ్లపైనే మగ్గాల్సిందే. రహదారి విస్తరణ జరగక ముందు రోడ్డుకు ఇరువైపుల భారీ వృక్షాలు వుండేవి.ఎండకాలం ప్రయాణ సమయంలో ప్రజలు చెట్లనీడన నిల్చునేవారు.వానొస్తే చెట్ల కిందకు పరుగెత్తేవారు. రోడ్డు నాలుగులైన్ల విస్తరణలో భాగంగా రోడ్డు వెంట వున్న చెట్లను పూర్తిగా తొలగించారు.దీంతో ప్రయాణికులకు కష్టాలు మొదలయ్యాయి. రహదారి విస్తరణ జరిగి15సంవత్సరాలు దాటింది.అయినా నేటికి బస్‌షెల్టర్ల నిర్మాణాల ఊసేలేదు. ఒకటి రెండు గ్రామాల్లో చిన్న చిన్న షెల్టర్లు ఏర్పాటు చేసినా అవి ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. సూర్యాపేట కోదాడ ఇంకా హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాలకు వెళ్ళేందుకు చుట్టూ పది గ్రామాల ప్రజలు మునగాల మండలకేంద్రానికి వస్తుంటారు.వచ్చిపోయో ప్రయాణికులకు రోడ్డు వెంట నిలువనీడ లేక తంటాలు పడుతున్నారు.ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మహిళలు ఎండలో నిలబడలేక తల్లడిల్లిపోతున్నారు.దశాబ్దాల తరబడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కేలేదు.శాసన సభ్యులకు గ్రామాల్లో బస్ షెల్టర్లు నిర్మాణం చేయాలనే ఆలోచనే కరువైంది.ఎంతో మంది అధికార పార్టీ ఎమ్మెల్యే లుగా ఎన్నికైనప్పటికి షెల్టర్ల నిర్మాణాల ఊసే ఎత్తడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని జాతీయ రహదారి వెంట వున్న పది బస్‌స్టాప్‌ల్లో షెల్టర్లు నిర్మాణం చేసి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నేనావత్ బాలునయక్ నివాసంలో శుక్రవారం డిండి మండలం రామాంతపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తూం నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ తోటపల్లి చంద్రయ్య, కో ఆపరేటివ్ డైరెక్టర్ తోటపల్లి వెంకటేష్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామర్ల నాగరాజు తో పాటు 200 మంది బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా రెడ్డి, సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుర్మ రెడ్డి,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండల పరిధిలోని తెప్పలమడుగు గ్రామ సర్పంచి బోయిన లక్ష్మమ్మ కుమారుడు శంకర్ యాదవ్ మండల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు యాదాల గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం చామల సువర్ణ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల డైనమిక్ లీడర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు కర్నాటి లింగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు బిఆర్ స్ కార్యకర్తలు పల్లెబోయిన చిన్న లింగయ్య, జానపాటి కోటేష్, మెండే లింగయ్య, మెండే దుర్గయ్య ఐతబోయిన దేవయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు ఈరబోయిన నాగయ్య, నాయకులు పల్లెబోయిన రామలింగయ్య ఖమ్మంపాటి జగ్గయ్య అర్రూరి వెంకటయ్య, తరి పెద మల్లయ్య, తరి నాగయ్య, వీరబోయిన శేఖర్, ఖమ్మంపాటి రామలింగయ్య వీరబోయిన నాగరాజు, తరిచిన మల్లయ్య, తరి సురేష్, తరి వెంకటేష్, కట్టెబోయిన పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని పాటించాలి

- జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్ మానిక్‌రావు సూర్యవంశీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



లోకసభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ కోరారు.శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.లోకసభ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా అన్ని పార్టీలకు అందిందా? ఏవైనా సమస్యలు ఉన్నాయా? ఎన్నికల ప్రవర్తనా నియమాలని పాటిస్తున్నారా? అని అడిగారు.ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీఎం ద్వారా పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్ విషయం ముందే తెలియజేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సీ- విజిల్ ఆప్, సువిధ తదితర అంశాల గురించి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు కల్యాణ్‌కుమార్ దాస్ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు వారికి సంబంధించిన ఎన్నికల ఖర్చుల నిర్వహణను పక్కగా నిర్వహించాలని, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రతినిధులు అన్ని అనుమతులను సింగిల్ విండో ద్వారా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల పోలీసు పరిశీలకులు ఆమోఘ్ జీవన్ గాంకర్, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనర్లతో ఎన్నికల ప్రచారం చేయించొద్దు

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి



ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించే రాజకీయ పార్టీలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25 గురువారం సాయంత్రం భువనగిరి జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించి ప్రచారం చేయడం చట్ట వ్యతిరేకమని, ఇట్టి విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మైనర్ బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే రాజకీయ పార్టీల గుర్తింపును ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలల హక్కులను కాపాడుటకు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు.



తోట దగ్ధం.. రూ.2 లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణ శివారులో ఎండి అజీజ్‌కు చెందిన రెండు ఎకరాల తోటలో గుర్తు తెలయని దుండగులు నిప్పు పెట్టడంతో రెండు లక్షల రూపాయలు విలువగల చెట్లు దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే ట్రాక్ పక్కన నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న తోటకు నిప్పు అంటుకొని జామ, మామిడి, మునగా, టేకు చెట్లు దగ్ధం అయినట్లు, పేర్కొన్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.


మండుతున్న ఎండలు.. భగ్గు మంటున్న కొండలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏప్రిల్ నెలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాలో 43 డిగ్రీల సెల్సియల్స్ ఉష్ణోగ్రత దాటుతోంది. ఎండల మంటలతో భువనగిరి ఖిల్లా మీద ఉన్న గడ్డితో పటు ఇతర గుట్టలపై మంటలు చెలరేగుతున్నాయి. ఎండ వేడిమి తట్టుకోలేక గొడుగులు కండ్లజోడును వాడుతున్నారు మధ్యాహ్నం పూట రహదారులన్నీ నిర్మానుషంగా అవుతున్నాయి. గురువారం భువనగిరి గుట్ట మీద ఉన్న గడ్డి ఉదయం అంటుకుంటే తెల్లవారుజామున ఆ మంటల సెగలు వెలుపడుతూనే ఉన్నాయి. ఎండ వేడిమికో లేక సిగరెట్ పీకల ఆర్పకుండా పడేసారో తెలియదు కానీ నిప్పులు చెలరేగి మంటలు అంటుకున్నాయి. చెరువులోని చేపలు వేసవిలో నీరు తగ్గిపోవడం ఎండవేడికి తట్టుకోలేక చనిపోయి తేలుతున్నాయి. పక్షులు నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాలకు వెళ్ళిపోతున్నాయి మరికొన్ని ఎండకు మృతి చెందుతున్నాయి.

జోరు అందుకున్న కూలర్లు, ఏసీలు, ఫ్యాన్ల వ్యాపారాలు

రోజురోజుకు ఎండ వేడిమి ఉక్కపోత పెరగడంతో సామాన్యులు ఫ్యాన్లు కొంటుంటే మధ్యతరగతి వాళ్ళు కూలర్లు, ధనవంతులు ఏసీలను కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు. కుండలు, ఫ్రిజ్‌ల వినియోగం పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు చౌటుప్పల్ యాదగిరిగుట్ట, ఆలేరు, ఈ వ్యాపారం జోరుగా సాగుతుంది. మరికొందరు హైదరాబాద్‌కు వెళ్ళి



కొనుగోలు చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా టెంట్లు వేసుకుని యువకులు ఇతర వ్యాపారులు కూలర్లు అమ్ముతున్నారు

ఆస్పత్రి పాలవుతున్న చిన్నారులు

ఎండ వేడిమిని తట్టుకోలేక చిన్నారులు వాంతులు విరోచనాలు చేసుకుంటూ ఆస్పత్రుల పాలవుతున్నారు. చిన్నారులతో పాటు వృద్ధులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండకు వెళ్ళిన వారు వడదెబ్బ తగిలి ఇంటిలోనే చికిత్స చేయించుకుంటున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మధ్యాహ్నం పూట రోడ్ల వైపు పని ఉంటే తప్ప రావద్దని సూచనలు జారీ చేశారు.